రాష్ట్రస్థాయి స్విమ్మింగ్‌పూల్ పోటీలకు మహ్మద్ అబ్దుర్ రహమాన్ ఎంపిక

సంగారెడ్డి మున్సిపాలిటి 4, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయిలో నిర్వహించే రాష్ట్ర జూనియర్, సబ్‌జూనియర్ స్విమ్మింగ్ పోటీలకు సంగారెడ్డి పట్టణానికి చెందిన మహ్మద్ అబ్దుర్ రహమాన్ ఎంపికయ్యాడు.రాష్ట్రాస్థాయి పోటీలలో పాల్గొని క్రీడకారుల ఎంపికకు డిఓస్ఎ స్విమ్మింగ్‌పూల్‌లో కోచ్‌శ్రీనివాస్,పిఇటి శివకుమార్ పర్యవేక్షణలో గురువారం నిర్వహించిన అర్హత పోటీలలో సంగారెడ్డికి చెందిన మహ్మద్ అబ్దుర్ రహమాన్ అండర్ 14 ఫ్రీ స్టైల్‌లో మొదటి స్థానం,మొక్షీత్ రెండవస్థానం,అండర్ 11లో మొదటి స్థానంలో మెహ్మద్‌ఉబేర్,విన్సెంట్,బాలికల ఫ్రీస్టైల్‌లో అలియా ఫాతిమాలు ఎంపికయ్యారు.వివిధవిభాగాలలో విజేతలుగా నిలిచిన క్రీడ కారులందరికి జిల్లా ఓలంపిక్స్ అసోసియోషన్ కోశాధికారి ఎం.డి. జావిద్ అలీ అభినందించారు.ఈనెల 13నుండి14వతేది వరకు 9వరాష్ట్ర స్థాయి క్రీడలు సికింద్రాబాద్ జిఎచ్ఎంసిలో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

నత్నాయపల్లిలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు

నర్సాపూర్, జూలై 4, ప్రభాతవార్త : నర్సాపూర్ మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామంలో గురువారం ప్రదామంత్రి నరేంద్ర మోడి ఇచ్చిన పిలుపు మేరకు అమ్మ పేరు మీద ఒక మొక్క నాటండి అనే కార్యక్రమంలో బాగంగా నత్నాయపల్లి గ్రామంలో బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేవ్‌గౌడ్ మొక్కలు నాటారు. ఈసందర్భంగా పాపగారి రమేవ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరుమొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కలు నాటిన అనంతరం చెట్లుగా తయారై మనకు మంచి పర్యావరణాన్ని అందిస్తుందన్నారు. అంతేగాక చెట్ల వలన ఎన్నో ఉపయోగలునాయని తెలిపారు. ఈమేరకు ప్రదాని ఇచ్చిన పిలుపుమేరకు అమ్మ పేరు మీద మొక్క నాటండి అని పిలుపునిచ్చారు. ఈమేరకు ప్రతి ఒక్కరుమొక్కలునాటి పర్యావరణాన్ని పరిరక్షించడని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో బిజెపి ఓబసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్ తో పాటు మండల బిజెపి అధ్యక్షులు నీలి నాగేశ్, బిజెపైఎం అధ్యక్షులు రాజేశ్, బూత్ అద్యక్షులు సాయినాథ్, నాయకులు నరెందర్, దాసు, సత్యనారాయణ, గణేశ్ తదితరులు ఆల్గొన్నారు.

పొన్నం ప్రభాకర్‌కు కలిసిన ఆంజనేయులుగౌడ్, రాజిరెడ్డి తదితరులు

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్ జూలై 4. ప్రభాతవార్త : రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను గురువారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సాపూర్‌నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మర్యాధ పూర్వకంగా కలిశారు, ఈ మేరకు టిపిసిసి ప్రదాన కార్యదర్శి నర్సాపూర్ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు కలిశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజక వర్గంలో ప్రజా రావాణాను మెరుగు పర్చాలన్నారు.మహలక్ష్మి పథకం అమలుతో రద్ది పెరిగినందున అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచి సౌకర్యం కల్పించాలని కోరారు. నర్సాపూర్ బస్ డిపోకు ఎలక్ట్రికల్ బస్సులనుకేటాయించాలన్నారు. అదేవిదంగా రాష్ట్రంలోని దేవాలయాలకు వెళ్ళేందుకు,నూతనంగా ఏర్పడిన మండలాలకు, గురుకుల విద్యాలయాలకు అదనంగా బస్‌లు వేసి బస్ సౌకర్యం కల్పించాలని వారుకోరారు.అంతేగాక నియోజకవర్గానికి ఇంజనీరింగ్ కళాశాలలను మంజూరు చేయాలని రవాణా,బసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను టిపిసిసి ప్రదాన కార్యదర్శి నర్సాపూర్ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు వినతి చేశారు. ఈకార్యక్రమంలో వెల్తుర్తి ఎంపిపి నరెందర్‌రెడ్డి, మాజీ జడ్పిటీసి శ్రీనివాస్‌గుప్త,మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, నర్సాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేషం,వెల్దుర్తి మహేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, మల్లేష్, ప్రముఖ సంఘసేవ అవార్డు గ్రహీత గంగాధర్, వెంకట్‌రామిరెడ్డి, రాజుయాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నీమ్స్ భూబాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

ఝరాసంగం, జూలై 4, ప్రభాతవార్త: నీమ్స్ భూ బాధితులు అధైర్య పడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతులను అదుకుంటుందని ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఝరాసంగంలో మండలంలోని ఎల్గోయి గ్రామ రైతులతో ఎంపి మాజీ మంత్రి ఆగమ చంద్రశేఖర్‌తో కలిసి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు వారి వారి బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బులు క్రెడిట్ అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. నీమ్స్ ఏర్పడితే ప్రాంతంలో నిరుద్యోగ సమస్య దరిదాపుల్లో సైతం కానరాదని, అందిరికి ఉద్యో సమస్య సమిసిపోతుందన్నారు.

ఎంపి, మాజీ మంత్రిని సన్మానించిన నేతలు...

ఎంపిగా విజయం సాధించి తొలి మారు ఝరాసంగంకు చేరుకున్న ఎంపి సురేశ్‌కుమర్ శెట్కార్‌ను, మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆగమ చంద్రశేఖర్‌ను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. గ్రామంలోని వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హను మంతరావు పాటిల్, ఎంపిపి కటిక దేవదాస్, సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయ్‌శంకర్ పాటిల్, జడ్పీటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు

దొడ్డి కొమురయ్యకు నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి టౌన్, జులై 4, ప్రభాతవార్త: భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికి పోరాఇ నేలకొరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమరయ్య చూపిన బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించాఉ. గురువారం దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని కొమురయ్య విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అధికారికంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కొమురయ్య సమాజానికి అందించిన సేవలను ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, బిసి సంక్షేమ అధికారి జగదీష్, వెనుకబడిన తరగతుల కుల సంఘం నాయకుఉ గొంట్యాల పండరి, కొప్పరి వెంకట హరిహర కిషన్, పోల పుండరీకం, తాటికొండ అశోక్, నక్క రాఘవులు, యాగ్ని మురళి, కొడపాక యాదగిరి, సోమ రమేష్, రాజేంద్ర ప్రసాద్, ఆయా శాఖల అధికారులు, వార్డెన్‌లు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో...

సంగారెడ్డి బ్యూరో, జూలై4 ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆదర్శ ప్రాయుడని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బీసీ సంసక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన మహానీయుడు కొమురయ్య అని పేర్కొన్నారు. దొరల దురాగాతాలను ఎదిరుంచిన గొప్ప వీరుడని, వరంగల్ జిల్లాలో సాధారణ గొర్రె కాపరుల కుటుంబం లో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆద్యుడు అయ్యాడని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణ త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోశారని, వారి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొమురయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

నిస్వార్థ నేతలకు ప్రజల గుండెల్లో శాశ్వతస్థానం

సంగారెడ్డి బ్యూరో జూలై 4, ప్రభాతవార్త:

ఒక ప్రజాప్రతినిధి అభివృద్ధికి స్పష్టమైన దృక్పదం తో ముందుకుపోతే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సంగారెడ్డి జడ్పీ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ వల్లూరి క్రాంతిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మంత్రి మాట్లా డుతూ సంగారెడ్డి జిల్లా విధ్య, వైద్య, పారిశ్రామిక రంగాలలో ఎంతో అబివృద్ది చెందిందన్నారు. సదా శివపేట మండలానికి డయాలసిస్ కేందాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉండి పరిష్కరించడానికి చిత్తశుద్దితో పనిచేస్తే తన ప్రాంతం అభివృద్ది చెందడంతో పాటు ప్రజల గుండెల్లో ఆ నాయకుడు చిరస్థాయిగా నిలిపో తారని మంత్రి అన్నారు. ప్రజలు ఇబ్బందిపడకుండా ఉండటానికి కావలసిన అన్నిరకాల అబివృద్ది పనులు రానున్న ఐదు సంవత్సరాలలో చేపట్టడానికి తన వంతుగా చిత్తశుద్దితో పనిచేయనున్నట్లు మంత్రి తెలి పారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో విద్యామంత్రిగా ఉన్నసమయంలో ఉమ్మడిరాష్ట్ర నాయకులతో కొట్లాడి జిల్లాకు ఐఐటి, జెఎన్‌టియు తీసుకురావం జరిగిం దన్నారు. కోల్కూర్ నుండి పుల్కల్ వరకు రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.మారుమూల గ్రామాలకు నలువైపుల నుండి రోడ్డు సౌకర్యాలు కల్పిస్తే, కనెక్టివిటి పెరిగి గ్రామాలు త్వరగా అబివృద్ది చెందుతాయని అన్నారు. ఎన్నికల లో గెలుపు, ఓటములు సహజమని, ప్రజాస్వామ్యం లో ప్రభుత్వం అనేది నిరవంతర ప్రక్రియని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. జడ్పీచైర్‌పర్సన్ మంజుశ్రీజయపాల్‌రెడ్డి

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

జడ్పీచైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న మంత్రి,ఎంపిలు,ఎమ్మెల్యేలు

మాట్లాడుతూ ప్రతి జడ్పీటిసి సభ్యులు తన పదవి కాలంలో తనప్రాంతంలో అభివృద్ది చేసుకోవడానికి, నిధుల కొరత ఉన్నప్పటికి బాద్యతగా పనులు చేసు కున్నారని అన్నారు. పదవీకాలం ముగిసినా ప్రజలకు అందుబాటులోఉండి ప్రజాసేవ చేయాలని చెప్పారు. పదవీకాలం పూర్తి చేసుకున్న జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజయపాల్‌రెడ్డికి, వివిధ మండలాల జడ్పీటిసి, ఎంపిపిలకు మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపిలు, ఎమ్మెల్యేలు శాలువాలతో సన్మానంచేసి, జ్ఞాపికలను అందజేశారు. సమావేశంలో వ్యవసా యం, వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణాబివృద్ధిశాఖలపై మాత్రమే చర్చించి సభను ముగించారు. సమా వేశంలో మంత్రి రామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జడ్పీసిఇఒ జానకిరెడ్డి,ఎంపిలు సురేష్ షేట్కార్, రఘునందన్‌రావు, ఎమ్మెల్యేలు సునీతాలక్ష్మారెడ్డి, మానిక్‌రావు, చింతాప్రభాకర్, సంజీవరెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ తది తరులు పాల్గొన్నారు. అంతకు ముందు జడ్పీ సమావేశం మందిరంల ఏర్పాటుచేసిన కార్యక్రమం లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కోమురయ్య 78వ వర్ధంతిని పురస్కరంచుకొని ఆయన చిత్ర పటానికి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు.

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

-మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బెండె వీణ

మెదక్ మున్సిపాలిటీ, జూలై 4 ప్రభాతవార్త: మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బెండె వీణ అన్నారు. ఈ మేరకు గురువారం బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బెండె వీణ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి రోజుకో కొత్త కథ చెపుతూ కాలం వెళ్లదీస్తుందన్నారు. మహిళలకు ప్రతి నెలకు రూ.2500 ఇంత వకు మొదలు కాలేదన్నారు. కొత్తగా పెళ్లి చేసుకునే వారికి లక్ష రూపాయలు, తులం బంగారం, డిగ్రీ చదువి విద్యార్థినిలకు స్కూటీలు వంటి హామీలు నేటి అమలు కావడం లేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, లేనిపక్షంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో పారాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమాదేవి, ప్రధాన కార్యదర్శి అయితారం సంగీత, రామాయంపేట మండల అధ్యఒఉరాలు లావణ్య, దివ్య, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

బస్సులు నడపాలని మంత్రికి వినతి

వెల్దుర్తి, జూలై4 ప్రభాతవార్త:

వెల్దుర్తి మండలంలో ఆర్టీసీ బస్సులు లేక విద్యార్థులు, వృద్దులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, కొత్తగా బస్సులు మండలానికి వేయాలని గురువారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మండల కాంగ్రెస్ నాయకులు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి, టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. మెదక్ నుండి వెల్దుర్తి, నర్సాపూర్ వయా ఏదులపల్లి, మెదక్ నుండి వెల్దుర్తి, తూప్రాన్, జేబీఎస్ వరకు, వెల్దుర్త నుండి చర్లపల్లి, పోతులగూడ, చంది, గోమారం, గుమ్మడిదల జీడిమెట్ల వరకు, నర్సాపూర్ నుండి ధర్మసాగర్, కంచన్‌పల్లి, మానెపల్లి, మంగళపర్తి వరకు, రామాయంపేట నుండి వెల్దుర్తి వరకు, మెదక్ నుండి మంబోజిపల్లి, చిట్యాల, జానకంపల్లి, కొంగోడ్, దామ రాంచ, ధర్మారం, కుకునూర్, వెల్దుర్తి వరకు బస్సులను వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేశ్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, నాయకులు మల్లేశం, గంగాధర్, వెంకట్రామిరెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలను బంద్ చేయిస్తున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు

విద్యాసంస్థలు బంద్ సంపూర్ణం

నర్సాపూర్ జూలై 4. ప్రభాతవార్త : నర్సాపూర్‌పట్టణంలో నీట్ పరీక్షా పత్రాలులీకేజి లకు నిరసనగా ఎన్ఎస్‌యుఐ అధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ సంపూర్ణంగా విజయవంతంమయ్యిందని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు హరీష్‌వర్ధన్ తెలిపారు.ఈ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ,ప్రవేటు కళాశాలలు, పాఠశాలలు పూర్తిగా బంద్ పాటించాయిదీంతో నర్సాపూర్ బంద్ విజయవంతం అయ్యింది.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్షా పత్రాలు తీక్ అవ్వడంతో గత కొన్ని రోజులుగావిద్యార్థి సంఘాలు నిరసనలు వెల్లువెత్తిన కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండటం సిగ్గు చేటని అన్నారు. ఈ సందర్భంగా నీట్ పరీక్షా పత్రాల అవకతవకలకు బాద్యత వహించి కేంద్ర విధ్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజినామా చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం స్పందించి నీట్ పరీక్ష రాసిన విధ్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. లేని పక్షంలో ఈ ఉధ్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు హరీష్‌వర్ధన్ తో పాటు నాయకులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ప్రభులింగం, చార్ల ఆంజనేయులు, రవితేజ, యాదుల్, అంజి,రవి, పవన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్ మండల ప్రత్యేకాధికారిగా వినయ్‌కుమార్

జగదేవ్‌పూర్, జూలై 4 (ప్రభాతవార్త): ఎంపిపి, ఎంపిటిసిల పదవీ కాలం ఈనెల 3వ తేదీతో ముగియడంతో గురువారం జగదేవ్‌పూర్ మండల ప్రత్యేకాధికారిగా సిద్దిపేట జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ వినయ్‌కుమార్ గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ యాదగిరి, ఎంపిఒ శ్రీనివాస్‌వర్మ, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది ప్రత్యేకాధికారికి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని అధికారుల, మాజీ ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మదార్, జూనియర్ అసిస్టెంట్లు అనిత, యాదగిరి, ఈజిఎస్ సిబ్బంది, ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

వజ్రోత్సవ వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లాలో వజ్రోత్సవ వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ కలిసి జిల్లా అధికారులతో నిర్వ హించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లా డారు. జిల్లా వ్యాప్తంగా 21 లక్షల 62 వేల 700 మొక్కలను వన మహోత్సవ కార్యక్రమంలో నాటేం దుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతిశాఖ ఇచ్చిన టార్గెట్‌ను తప్పకుండా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో, గురుకుల హాస్టళ్లలో పిల్లల తో కలిసి మొక్కలు నాటించాలన్నారు. ఎఎంసి గోదాంల ప్రహరిగోడ చుట్టూ మొక్కలు నాటాల న్నారు. రాష్ట్ర సీఎస్ అదేశాల మేరకు కెనాల్లకు ఇరు పక్కల కెనాల్‌కు ఎలాంటి డ్యామేజ్ కాకుండా ఉండే మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమాన్ని ఈనెల 5 నుంచి ప్రారంభించడం జరుగుతుందన్నారు. హుస్నా బాద్ వన మహోత్సవ కార్యక్రమంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పాల్గొంటారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు నర్సరీల నుంచి పొడవాటి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

మొక్కలు ఎంచుకొని తమ ప్రాంతాలకు తీసుకెళ్లి మొక్కలు నాటించేందుకు సిద్ధంగా ఉండా లన్నారు. ఎక్సైజ్‌శాఖ హెచ్ఎండిఏ నర్సరీల నుంచి మొక్కలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అక్బర్‌పేట- భూంపల్లి నుంచి హుస్నాబాద్ వరకు ఎన్‌హెచ్ రోడ్డు నిర్మాణ పనులు పూరైన ప్రదేశాలలో ఏపుగా పెరిగిన మొక్క లను నాటించాలని డిఆర్‌డిఎ పిడి జయదేవ్‌ను అదేశించారు. అవెన్యూ ప్లాంటేషన్ సైతం అకర్షించే విధంగా పచ్చదనం పరిమళించేలా మొక్కలను ఎంచుకొని నాటాలన్నారు. పదిరోజుల్లో ఇచ్చిన టార్గెట్ ను పూర్తిచేసి టీజీఎఫ్ఎంఎస్ సైట్‌లో మొక్కలు నాటిన ప్రదేశం వివరాలను అప్లోడ్ చేయాలన్నారు. తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతి నిధులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు శ్రీనివాస్,దేవకీదేవి, జగన్నాథ్‌రెడ్డి, మహేష్, సువర్ణ, రమేష్, మున్సి పల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

కొల్చారం, జూలై 4 ప్రభాతవార్త: కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం చిలిపిచెడ్ మండలం చిట్కుల్ గ్రామానికి చెందిన చిన్నమొల యాదగిరి (38) భార్యతో గొడవ పడటంతో భార్య తరపు బంధువులు మందలించడంతో మనస్థాపానికి గురై మండలపరిధిలోని ఎనగండ్ల గ్రామశివారులో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసున్నాడు. మృతుని తండ్రి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో రెండు పాడిగేదెలు మృతి

-1 లక్షా 50 వేల రూపాయల నష్టం

గుమ్మడిదల, జూలై4 ప్రభాతవార్త: విద్యుత్‌షాక్‌తో రెండు పాడిగేదెలు మృతి చెందిన సంఘటన గురువారం గుమ్మడిదల మండల పరిధిలోని నాగిరెడ్డిగూడెం గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. పశు వైద్య ఇన్‌ఛార్జి చైతన్య తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు గెనబోయిన భిక్షపతి తన పాడిగేదెలను మేత కోసం గ్రామ పరిసరాలల్లోకి తీసుకెళ్లడం జరిగింది. పశువులు మేత మేసుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లగా విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే రెండు పాడి గేదెలు మృతి చెందినట్లు తెలిపారు. వాటి విలువ సుమారు 1 లక్షా 50 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. సంఘటన స్థలంలోని పోస్టుమ్మాం చేసి బాధిత రైతుకు రిపోర్టును అందించినట్లు తెలిపారు. దీంతో పాడి రైతు కుటుంబంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలముకున్నాయి. ఎవరైనా విశాల హృదయం గల ధాతలు నిరుపేద కుటుంబానికి సాయం అందించాలని కోరారు. అసిస్టెంట్ వైద్యులు ఎస్. వీరేష్, తాజా మాజీ సర్పంచి గడ్డం హనుమంతరెడ్డి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

టిప్పర్ ఢీకొని నిల్చున్న వ్యక్తి మృతి

గుమ్మడిదల, జూలై 4 ప్రభాతవార్త: నల్ల మట్టి అక్రమ రవాణా టిప్పర్ అతివేగంతో నడపడం వల్ల రోడ్డు ప్రక్కన నిల్చున వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మండల కేంద్రమైన గుమ్మడిదలలో చోటుచేసుకుంది. ఈ విషయమై ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడిదలకు చెందిన సీపీఐ నాయకులు కామ్రేడ్ సారెడ్డిగారి సంజీవరెడ్డి (63) గుమ్మడిద-బాల్‌నగర్ ప్రధాన రహదారి ప్రక్కన టోల్‌గేట్ సమీపంలో తన పంట పొలం వద్ద ట్రాన్స్‌ఫార్మర్ సమస్య గురించి విద్యుత్ అధికారులకు సమాచారం ఇస్తుండగా అతివేగంగా వచ్చిన టిప్పర్ తన స్కూటీ పై నుండి తనను ఢీకొట్టడంతో, వెంటనే సంజీవరెడ్డి అంబులెన్స్ సహాయంతో సూరారంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పేకాట రాయుళ్లపై కేసు నమోదు

కోహేడ, జూలై 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని తంగళ్లపల్లి గ్రామ శివారులో పేకాట అడుతున్నారని వచ్చిన నమ్మ దగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్‌ఫోర్స్, కోహేడ పోలీసులు దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రూ.9390 న

ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటిన గురువు స్వామి వివేకానంద : డిప్యూటీ మేయర్

స్వామి వివేకానంద వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

తార్నాక, జులై 4 ప్రభాతవార్త:

భారతీయ ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటి చెప్పి గురువు స్వామి వివేకానంద అని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా తార్నాక డివిజన్ లాలాపేట్‌లోగల స్వామి వివేకానంద విగ్రహానికి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తన ఉపన్యాసాలతో ప్రజలను జాగృతం చేసిన మహా మేధావి, యువతకు స్ఫూర్తిదాత వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువచేయాలి

-రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌ను సత్కరిస్తున్న బిజెపి గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్ తదితరులు

చిక్కడపల్లి, జూలై 4 ప్రభాతవార్త:

కేంద్రంలో అధికారంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి వాటిని ప్రజలు వినియోగించుకునే విధంగా చూసే బాధ్యత బిజెపి కార్యకర్తలు, నాయకులపైనే ఉందని రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. గురువారం గాంధీనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నా సాయిచంద్ ఆధ్వర్యంలో డివిజన్‌లో డాక్టర్ లక్ష్మణ్ నివాసంలో ఆయనను కలిశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు ఓ.శ్రీకాంత్, ఆకుల సురేందర్, కృష్ణప్రసాద్, శివకృష్ణ, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు పార్టీ చేరువ చేసే విధంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు.

భాగ్యారావు కుటుంబానికి టివైజెఎఫ్ అండ

-రాష్ట్ర అధ్యక్షుడు తనుగుల జితేందర్‌రావు

చిక్కడపల్లి, జూలై 4 ప్రభాతవార్త: పాత్రికేయుడు భాగ్యారావు కుటుంబానికి టివైజెఎఎఫ్ అండగా ఉంటుందని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్‌రావు అన్నారు. విద్యానగర్‌లో ఆయన నివాసంలో ఆయన మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా డాకూర్ గ్రామానికి చెందిన భాగ్యరావు కొంతకాలంగా పాత్రికేయుడిగా, టివైజెఎఫ్ సభ్యుడిగా ఉంటున్నారని, ఆయన మరణం యూనియన్‌ను తీరనిలోటని టివైజెఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ పి.వి.ప్రభాకరావు సంతాపం తెలిపారు. విషయం తెలుసుకుని గురువారం భాగ్యారావు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఆ కుటుంబానికి ఏ ఆపద వచ్చినా తమ యూనియన్ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టివైజెఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చాపల సత్యం, నాయకులు నాగరాజు, శ్రీనివాస్, అర్జున్, టి. సంగమేశ్వర్, లోకేష్, రాజు, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు నిలిపి వేయాలని వినతి

ప్రైవేటు వెంచర్ వేస్తున్న డ్రైనేజి పనులు నిలిపి వేయాలని కోరుతూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

నార్సింగి, జూలై 4 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని హుడాకాలనీలో ఓ ప్రైవేటు వెంచర్ చేస్తున్న డ్రైనేజి పనులు నిలిపి వేయాలని కోరుతూ ది సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధులు వెంకటేశ్వర్‌రావ్, ఆరిఫ్ మహ్మద్, లక్ష్మణ్ రావ్‌లు గురువారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ దాసరి జాన్ శాంసన్‌కు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు వెంచర్ వారు నిర్మిస్తున్న డ్రైనేజి పనులతో హుడా కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించి చేపట్టిన సదరు పనులను వెంటనే నిలిపివేసి, ప్రజలను ఇబ్బందుల పాలు కాకుండా కాపాడాలని అధికారులను కోరామన్నారు. మా విన్న పంకు స్పందించి వెంటనే రీజినల్ డైరెక్టర్, మున్సిపల్ కమీషనర్లకు ఫోన్‌లు చేసి డ్రైనేజి పనులను ఆపాలని ఆదేశించారని వివరించారు. మా సమస్య పట్ల వేగంగా స్పందించిన అధికారులకు ప్రత్యేక ధన్యావాదాలు తెలుపుతున్నామని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో అందె లక్ష్మణ్‌రావ్, కౌన్సిలర్ పద్మారావ్ తదితరులు ఉన్నారు.

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన పోల్కం శ్రీనివాస్

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి బొకె అందచేస్తున్నసీనియర్ కాంగ్రెస్ నాయకులు పొల్కం శ్రీనివాస్

బేగంబజార్,జూలై 3ప్రభాతవార్త:

మేరు కులస్థులకు రాజకీయ రంగంలో గుర్తించాలని కోరుతూ తెలంగాన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను తెలంగాణ స్వాతంత్ర సమరయోధుల వారసుడు,కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి పోల్కంశ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ మేరకు ఎంఎల్సి,చైర్మన్ పదువుల్లో తనకు అవకాశం కల్పించాలని కోరారు.పార్టీలో సుమారు 30సంవత్సరాలుగా కొనసాగుతున్నట్లు చెప్పారు.ముఖ్యంగా మేరుకులస్థులకు రాజకీపరంగా గుర్తింపు ఇవ్వాలని కోరారు.అందుకు ఉపముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్క హామిఇచ్చినట్లు చెప్పారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

అల్లూరి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న రాజేశ్వరరావు

అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వర్మ

అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి

వివేకానందనగర్ కాలనీ, జులై 4, ప్రభాతవార్త : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తి, ధైర్య సాహసాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. గురువారం అల్లురి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి ఉషా ముల్లపూడి హాస్పిటల్ కమాన్ దగ్గర ఉన్నటువంటి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సీతారామ రాజు, షేక్ షాజహాన్, ప్రీతంరెడ్డి, కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రగతినగర్‌లో...

నిజాంపేట్, జులై 4, ప్రభాతవార్త : సూర్యుడస్తమించని బ్రిటీష్ రాజ్యానికి చీకటిని పరిచయం చేసిన సూర్యవంశ యోధుడు, తన పాతికేళ్ల జీవితంతో నూరు తరాలకు ధైర్యాన్ని నూరిపోసిన భయమెరుగని తెలుగు వీరుడు, విప్లవ జ్యోతి, అడవితల్లి ఒడికి రారాజు, అల్లూరి సీతారామారాజు 127వ జయంతిని గురువారం ప్రగతినగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్టెక్స్ సంస్థల అధినేత వి.వి.వర్మ విచ్చేసి అల్లూరి సీతారామారాజు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి ఆశయాలను నెరవేర్చడానికి ప్రజాసేవలో మనందరం ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్.ఎస్.రాజు, వేణుగోపాల్‌రాజు, కృష్ణంరాజు, గంటిసాయిరాజు, రామ కృష్ణమరాజు, గుణరంజన్‌సాయి, భాస్కర్‌రాజు, శ్రీనివాస రాజు, అల్లూరి లక్ష్మీపతిరాజు, బాల చెన్నారెడ్డి, ప్రసాద్‌రాజు, పృథ్వీవర్మ, దాసి నాగరాజు, పోలిశెట్టి శ్రీనివాసరావు, అబ్దుల్ నబి, దాట్ల సతీష్‌రాజు, సుమన్‌రావు, దాట్ల వెంక టపతిరాజు, చక్రధర్, పద్మప్రసాద్, ప్రొఫెసర్ రఘురా మరాజు, శివప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాజునగర్‌లో...

జీడిమెట్ల, జులై 4, ప్రభాతవార్త : సుభాష్‌నగర్ డివిజన్ అల్లూరి సీతారాజునగర్‌లో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు కార్పొరేటరన హేమలత సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటరన హేమలత సురేష్‌రెడ్డి మాట్లాడుతూ అల్లూరి చేసిన కృషి, త్యాగాల ఫలితమే మన స్వతంత్ర్య భారతదేశం అని అన్నారు. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్యమైన పాత్ర పోషించాడని తెలిపారు. 20వ శతాబ్దం ప్రారంభంలో రంపా తిరుగుబాటుకు నాయకత్వం వహించడంలో ప్రసిద్ధి చెందారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహారావు, భిక్షపతి, గణేష్, సంతోష్, శ్రీకాంత్, మనోజ్‌వర్మ, సూరి బాబు, దుర్గారావు, వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

డ్రైనేజీ,మురుగు నీటి సమస్యను పరిష్కరించాలి

వాటర్ వర్క్స్ కార్యాలయంలోని నోటీస్ బోర్డుకు వినతి పత్రం అంటించిన హనుమాన్‌నగర్ పేజ్ మూడు బస్తీ వాసులు

చార్మినార్,జూలై 4 ప్రభాతవార్త : పాతబస్తీ హనుమాన్ నగర్ ఫేజ్ మూడు బస్తీలో డ్రైనేజీ,మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని బస్తీ వాసులు వాటర్ వర్క్స్ అధికారులను కోరుతున్నారు.డిఆర్‌డిఎల్‌లో ఉన్న వాటర్ వర్క్స్ కార్యాలయానికి బస్తీ వాసులు వినతి పత్రం అందజేయటానికి వెళ్లగా అధికారులు అందుబాటులో లేకపోవటంతో నోటీస్ బోర్డుకు అతికించారు.దాదాపు ఇరవై సంవత్సరాలు నుంచి ఛత్రినాక ప్రాంతాలు నుంచి వర్షం కురిసే సమయంలో వర్షం నీరుతో పాటు డ్రైనేజీ నిండి పోయి మురికి నీరు హనుమాన్ నగర్ ఫేజ్ మూడులో ప్రవహించటంతో నానా అవస్థలు పడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని బస్తీ వాసులు తెలిపారు.వర్షం పడే సమయంలో బస్తీలో మోకాలు లోతు వర్షం నీరు,మురికి నీరు పారుతుండటంతో డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు సోకేప్రమాదం ఉందని స్థానికులు తమ నిరసన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి హనుమాన్ నగర్ ఫేజ్ మూడులో డ్రైనేజీ, మురుగు నీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు నర్సింగ్, హనుమంతు,అనిత,ప్రమోద్,చంద్రగిరి పాల్గొన్నారు.

బోధన రుసుం బకాయిలు విడుదల చేయాలి

చార్మినార్,జూలై 4 ప్రభాతవార్త : గత మూడు సంవత్సరాలకు సంబంధించిన బోధన రుసుం బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణప్రైవేట్ డిగ్రీ కళాశాల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహ్మద్ అహ్మద్ హుస్సేన్ ప్రభుత్వాన్ని కోరారు.పాత బస్తీ షంషేర్‌గంజ్‌లో ఆయన మాట్లాడుతూ డిగ్రీకి సంబంధించిన 2020-21,2021-22,2022-23 విద్యా సంవత్సరాలకు రావలసిన బోధన రుసుం బకాయిలు విడుదల కానందున ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నారని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మూడు సంవత్సరాలకు సంబంధించిన బోధన రుసుంను విడుదల చేయాలని అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహ్మద్ అహ్మద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు

తెలంగాణ అడ్వకేట్ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ముషీరాబాద్, జూలై 4, ప్రభాతవార్త: తెల్ల దొరలను గడగడ లాడించిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజుని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై నున్న సీతారామరాజు విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయోద్యమానికి స్ఫూర్తి ప్రదాతగా, తెలుగువారి సాహసానికి ప్రతీకగా అల్లూరి సీతారామరాజు చరిత్రలో నిలిచిపోయారని, భావి తరాలకు ఆ మహనీయుని చరిత్రను తెలియచేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు.

పరిశుభ్రతను పాటించని హోటళ్లపై దాడులు

బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలోని ఓ బేకరీ నిర్వాహకుడికి రూ.9.వేలు జరిమానా విధిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్.

నార్సింగి, జూలై 4 ప్రభాతవార్త :

పరిశుభ్రతను పాటించని హోటళ్లు, బేకరీలపై దాడులు నిర్వహిస్తున్నామని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్ తెలిపారు. మున్సిపల్ కమీషనర్ శరత్‌చంద్ర ఆదేశాల మేరకు అన్ని తినుబండారాల హోటళ్లపై దాడులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గురువారం బండ్లగూడలోని ఓ బేకరీపై దాడి చేయగా అక్కడ ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా తయారు చేస్తున్న తిను బండారాలు అమ్ముతున్నారని, అందుకే ఆ నిర్వాహకుడికి రూ.9.వేలు జరిమానా విధించామన్నారు. వర్షాకాలం సమయంలో అపరిశుభ్రమైన ఆహార పదార్థాలు తింటే వాంతులు, విరోచనాలు, విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని, హోటళ్లు, బేకరీలు, చాయ్ బండ్ల వారు పరిశుభ్రతకు పెద్దపీఠ వేయాలని, లేదంటే పెద్ద ఎత్తున జరిమానాలు విధిస్తామని ఇన్‌స్పెక్టర్ నరేష్ హెచ్చరించారు. ఈ దాడులలో శ్రీశైలం, శ్రీనివాస్, ముదాస్సిర్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

సైఫాబాద్, జులై 4 ప్రభాతవార్త:

బ్రిటిష్ వారి గుండెల్లో నిదురించిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధు డు, విప్లవ వీరుడు అల్లూరి సీతారా మరాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువతరం అవినీతి, అక్రమాలపై ఉద్యమించాలని లోక్‌ద శ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర పి.వెంక టరామేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. నేడు దేశంలో ఎక్కడ చూసిన అవి నీతి, అక్రమాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని అన్నారు. గురువారం అల్లూరి 127వ జయంతి కార్యక్రమం పార్టీ కార్యాల యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి, అక్ర మార్కుల గుండెల్లో యువత నిదురించాలని సూచించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే

యూసుఫ్‌గూడ, జూలై 04, ప్రభాతవార్త

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తామెప్పుడు అన్ని వేళల అందుబాటులో ఉంటామని ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. గురువారం వివేకానందనగర్ కాలనీ వార్డు కార్యాలయంలో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్‌తో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.డివిజన్ పరిధిలోని వివిధ బస్తీల కాలనీల నుండి సంక్షేమ సంఘాలు స్థానిక ప్రజలు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని చెరువులలో గుర్రపు డెక్క ఎక్కువగా ఉండటం వలన రోజురోజుకు దోమల సమస్య ఎక్కువవుతుందని పిచికారి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రాబోయే వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా డ్రైనేజి, రోడ్లు పనులు త్వరిత గతిన పూర్తిచేయాలన్నారు. సమస్యలు ఎన్ని ఉన్న వాటికి కావాలసిన నిధుల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.వాటి పరిష్కారానికి కావలసిన నిధులను జిల్లా మంత్రులతో కలిసి తీసుకువస్తామని అలసత్వం వహించ కుండా పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో డి.సి రమేష్, నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లితిరుపతి, కోఆర్డినేటర్ వీరారెడ్డి, పార్వతమ్మ, ముత్యాల దుర్గతో పాటు వివిధ కాలనీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

వివేకానందనగర్ వార్డు కార్యాలయంలో ప్రజా సమస్యలపై సమీక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు.

'వికసిత్ భారత్-హిందూ రాష్ట్రం' అంశంపై సదస్సు

చిక్కడపల్లి, జూలై 4 ప్రభాతవార్త:

విప్లవ రచయితల సంఘం(విరసం) ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం 'వికసిత్ భారత్-హిందూ రాష్ట్రం' అంశంపై సదస్సు యువకవులు, రచయిత్రలు రచించిన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా అరుతార సాహిత్య, సాంస్కృతిక పత్రికలో సీరియల్‌గా వచ్చిన ముక్తవరం పార్థసారథి సాహిత్య వ్యాసం 'బాల్జాక్ జీవితం-సాహిత్యం' ఒక పరిచయం పుస్తకాన్ని బజ్రా జగదీశ్వర్‌రావు, కలలుచిగురిస్తాయి, పాలస్తీనా సంఘీభావ కవిత్వం పుస్తకాన్ని తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వ చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి ఆవిష్కరించారు. అదే విధంగా మాటలే దేశద్రోహమైతే పుస్తకాన్ని ఎన్.వేణుగోపాల్, 'రాత్‌డలేగి' ఉర్దు కవిత్వాన్ని సిఎస్ఆర్.ప్రసాద్ ఆవిష్కరించారు. ఇదే సభలో అరుణతారప్రత్యేక కథల సంచిక 'కథల బండి' రూపా రుక్మిణి, రచయిత్రి కళావతి రచించిన 'సమాయత్త సమయం' కవిత్వాన్ని ప్రముఖ సాహితీవేత్త కె.శివారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నందినీ సిధారెడ్డి మాట్లాడుతూ పాలస్తీనాలో జరుగుతున్న మానవ హననానికి అక్కడ ప్రజల కన్నీళ్లకు బాధలకు,

పాలస్తీనా సంఘీభావ కవిత్వం పుస్తకాన్ని తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వ చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి ఆవిష్కరించిన దృశ్యం

గాధలకు తెలుగు యువ కవులు అక్షరరూపం ఇచ్చారని అన్నారు. అంతకుముందు ఉదయం సుందరయ్య విజ్ఞానకేంద్రం వద్ద పతాకావిష్కరణ అనంతరం అరసవిల్లి కృష్ణ ప్రారంభోపన్యాసం చేశారు. రాంకీ అధ్యక్షతన వికసిత్ భారత్-హిందూ రాష్ట్రం అంశంపై వరలక్ష్మి, రాము అధ్యక్షతన జరిగిన 'హిందుత్వ కార్పొరేట్ కగార్ యుద్ధం' అంవంపై పాణి, శివరాత్రి సుధాకర్ అధ్యక్షతన జరిగిన 'ఫాసిస్టు వ్యతిరేక భవిష్యత్ రాజకీయ సాంస్కృతిక పోరాటాలు' అంశంపై రివేరా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన విరసం నాట్య ప్రదర్శన, ప్రజానాట్యమండలి,అరుణోదయ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

ఈదమ్మ, పోచమ్మ బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు

-ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో సమావేశం

అత్తాపూర్ జూలై 4, ప్రభాతవార్త : అత్తాపూర్ డివిజన్ హైదరగూడ చారిత్రక శ్రీశ్రీ ఈదమ్మ,పోచమ్మ దేవాలయం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. గురువారం ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ప్రణవ భక్త సమాజం అధ్యక్షుడు మంద్ర నరసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈనెల 28 ఆదివారం అశేష జనవామిని మధ్య కనుల పండుగగా వస్తాం నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది.ఉదయం 7 గంటలకు ఘటాల ఊరేగింపుతో మొదలయ్యే బోనాల ఉత్సవాలు రాత్రి అమ్మవారి అఖండ హారతితో ముగుస్తుందని ప్రణవభక్త సమాజం అధ్యక్షుడు మొంద్ర నరసింహ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్రణవభక్త సమాజం బాధ్యులు బర్ల మల్లారెడ్డి,పుస్తకాల అశోక్,కొండమీద హరినాథ్, పుర ప్రముఖులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు కొలను సుభాష్ రెడ్డి,నార గూడెం మల్లారెడ్డి,మాంద్ర కొమురయ్య, పెంటారెడ్డి, సాబాద విజయ్,వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సులిగ మహేందర్,ఉపాధ్యక్షుడు క్యాడం శివ కుమార్,సామాజిక కార్యకర్తలు,మధుసూధన,సహదేవ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

నెట్, నీట్ పరీక్షల స్కామ్‌లపై న్యాయ విచారణ జరపాలి

బషీర్‌బాగ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సైఫాబాద్, జులై 4 ప్రభాతవార్త: నెట్‌ను రద్దు చేయాలని, నెట్, నీట్ పరీక్షల స్కామ్‌లపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఎఐడిఎస్ఓకి చెందిన ఆనేక మంది విద్యార్థులు గురువారం బషీర్‌బాగ్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేష్‌రాజ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నితీష్ మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. విద్యార్థులు ఎంతో కష్టపడి చదవి, నిజాయితీగా పరీక్షలు రాస్తే అన్యాయం చేయడం సమంజసం కాదన్నారు. తక్షణమే పరీక్షలను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వం న్యాయం చేసేంతవరకు ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నాగరాజు, ప్రతిభ, శశాంక్, అభిషేక్, ప్రణవసిద్ధార్థ, విసి తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిది

దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రముఖులు

సైఫాబాద్, జులై 4 ప్రభాతవార్త: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం గురువారం నిజాం కళాశాల ప్రాంగణంలో జరిగింది. నిజాం కళాశాలలో బిసి సేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.భీమా కొమరయ్య చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన తొలి అమరవీరుడిగా దొడ్డి కొమురయ్య చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్-ప్రిన్సిపాల్ డా.జి.ఉపేందర్‌రెడ్డి, బిసి సేల్ కో-ఆర్డినేటర్ డా.సి.హెచ్.వేంకటేశ్వర్లు, దీకొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్‌డ్రైవ్ పేరుతో ఆటోడ్రైవవర్లపై వేదింపులు తక్షణమే ఆపాలి

చిక్కడపల్లి, జూలై 4 ప్రభాతవార్త: ఫ్రీ బస్సుల స్కీం వల్ల నష్టపోయి ఇబ్బందుల్లో ఉన్న ఆటోడ్రైవవర్లపై స్పెషల్‌డ్రైవ్ పేరుతో వేదింపులు తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ట్రాన్స్‌పోర్ట వర్కర్స్ ఫెడరేషన్(ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్) సిఐటియు అనుబంధ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం నుంచి బాగ్‌లింగంపల్లి మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు నగర సహాయ కార్యదర్శి డిఎల్.మోహన్, నగరనాయకులు కె.రమేశ్, ఆటో యూనియన్ నాయకులు బి.మల్లేష్, కిరణ్, మెహన్‌దత్, ఆంజనేయులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లంపేట్ నుండి జడ్పిహెచ్ఎస్ పాఠశాల దారి మధ్యలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ నీరు

మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లో ఉన్న గోశాలలో గోవులకు జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ ప్రత్యేక పూజలు చేశారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు రాజుయాదవ్,అనిల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

రంజన శ్రీవాస్తవ మృతి తీరని లోటు

బేగంబజార్,జూలై 3ప్రభాతవార్త: తెలంగాణ నాన్ గజిటెడ్‌ఆఫీసర్స్ కేంద్రసంఘం పూర్వ మహిళా విభాగం చైర్‌పర్సన్ రంజన శ్రీవాస్తవ మృతి తీరని లోటని టిఎన్‌జి ఓ కేంద్ర సంఘం పూర్వ అధ్యక్షులు కె. స్వామిగౌడ్,సుధాకర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేనీలు పేర్కొన్నారు.ఆమె మరణవార్తను తెలుస

ఎంపిపిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

ప్రజల హృదయాల్లో ఎల్లప్పుడు గుర్తుండిపోయేలా
పనిచేయాలి : జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

కొమురవెల్లి, జూలై 4, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పాలనలో గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్‌లకు ఎన్నో నిధులు మంజూరు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జడ్పీటిసి, ఎంపిపి, ఎంపిటిసిల పదవి కాలం ముగియడంతో మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కుమారస్వామి అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని ఎంపిపి తలారి కీర్తన, జడ్పిటిసి, ఎంపిటిసిలను శాలువతాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు వేతనాలు పెంచారని గుర్తు చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్‌లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్డి ప్రజాప్రతినిధులకు సన్మానం

బెజ్జంకి, జూలై 4, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఆయా గ్రామాల రెడ్డి సర్పంచ్‌లు, ఎంపిటిసిల పదవి కాలం పూర్తి కావడంతో గురువారం రెడ్డి జెఎసి మండల అధ్యక్షుడు ముక్కిస తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలను, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు హను మండ్ల లక్ష్మారెడ్డి, లక్ష్మీనరసింహస్వామి దేవాలయ మాజీ చైర్మన్ పుర్మ సుధీర్ రెడ్డిలను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల రెడ్డి నాయకులు ముక్కిస తిరుపతిరెడ్డి, సుదర్శనరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, చెన్నారెడ్డి, ఇతర రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి
పిఎసిఎస్ చైర్మన్ హరికృష్ణరెడ్డి

మాట్లాడుతున్న పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణరెడ్డి

తొగుట, జూలై 4, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం త్వరగా రైతు సర్వే పూర్తిచేసి రైతు భరోసా నిధులను వెంటనే అందజేయాలని సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణరెడ్డి కోరారు. రైతుభరోసా పథకంపై రైతుల అభి ప్రాయ సేకరణ కార్యక్రమాన్ని గురువారం సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణరెడ్డి అధ్వర్యంలో తొగుట మండల కే ంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన రైతుబ ంధును కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాగా పేరు మార్చి రైతులకు పెట్టుబడి సహాయాన్ని అదించడానికి రైతుల అభిప్రాయాలను సేకరిస్తుందన్నారు.రాష్ట్రంలో సుమారు 75నుంచి 80 శాతం మంది చిన్న, సన్నకారు రైతులే ఉన్నారని తెలిపారు.రైతులు సమిష్టిగా తమ అభిప్రాయా లను తెలియజేస్తూ సాగుచేసే పది ఎకరాలకు రైతుభరోసా అందజేయాలని సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఆడిట్ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు, మండల వ్యవసాయ అధికారి మోహన్, సీఈవో గంగారెడ్డి, ఎఈఓలు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

గజ్వేల్ టౌన్, జులై 4 (ప్రభాతవార్త): విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ గజ్వేల్ మండలంలో విజయ వంతం అయిందని ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు కోనేరు ప్రవీణ్, నాచారం శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎన్‌టిఏ విద్యాశాఖమంత్రి పూర్తిగా విఫలమయ్యారని, నెట్ నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీకు కేంద్రబింధువు అయిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని, అందుకు బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షుడు ప్రణయ్, నాయకులు శేఖర్, లోకేష్, ప్రవీణ్, నవీన్ పాల్గొన్నారు.

మర్కుక్ మండల ప్రత్యేకాధికారిగా బాలకృష్ణ

మర్కుక్, జులై 4 (ప్రభాతవార్త): మర్కుక్ మండల ప్రజా పరిషత్ ప్రత్యేకాధికారిగా పి.బాలకృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యుల పదవీ కాలం ముగియడంతో మండల ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా మర్కుక్ మండల ప్రత్యేకాధికారిగా సిద్దిపేట జిల్లా అడిషనల్ డిఆర్‌డిఓ, డిఆర్‌డిఏ బాలకృష్ణ బాధ్యతలు స్వీకరించగా ఆయనకు ఎంపిడిఓ, ఎంపిఓలు శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి స్వాగతం తెలిపారు. అనంతరం మండల ప్రత్యేకాధికారి బాలకృష్ణ మాట్లాడుతూ మండలంలో అందరి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల్లోని సమస్యలు కార్యదర్శుల ద్వారా తెలుసుకొని ఎంపిడిఓ, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులతో ఎప్పటికప్పుడు సమస్యల పట్ల సమీక్ష నిర్వహించి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

కురుములకు విప్ పదవి ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే
జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్, జులై 4 (ప్రభాతవార్త): మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కురుమలను మోసం చేస్తే తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి కురుమలను గుర్తించి ఆలేరు ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్యను గెలిపించి ప్రభుత్వ విప్ పదవి ఇచ్చి గౌరవించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి పేర్కొన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కురుమలకు సముచిత స్థానం లభిస్తుందని, గతంలో గొర్రెల పథకానికి డీడీలు కట్టిన కురుమలకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బింగి స్వామి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య అమరత్వం చాకలి ఐలమ్మ ధీరత్వంతో తెలంగాణను సాధించుకుంటే దశాబ్ది తెలంగాణలో కురుమలకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా కెసిఆర్ కెరుమలను మోసం చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కురుమలకు సముచిత స్థానం కల్పించి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అలాగే జిల్లాలో కురుములు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో సర్పంచ్‌లుగా, ఎంపిటిసిలుగా, జెడ్‌పిటిసిలుగా టికెట్ కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కుకునూర్‌పల్లి మాజీ సర్పంచ్ ఐలం, కొడకండ్ల మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, రిమ్మనగూడ మాజీ సర్పంచ్ రాములు, భాగమ్మొల్ల మల్లేశం, కడారి నరేందర్, గొల్లపల్లి నరేందర్‌రెడ్డి, రమేష్‌గౌడ్, మహంకాళి నరేష్, బొమ్మ కుమార్, కర్రోల్ల యాదగిరి, కొడకండ్ల మాజీ ఉపసర్పంచ్ అనిల్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవకు పదవులు అవసరం లేదు : దేవీ రవీందర్

కొండపాక, జూలై 4, ప్రభాతవార్త

ఎంపిటీసిల వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని గతంలో సీఎం కేసీఆర్‌ను,సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందించినట్లు ఎంపిపి ఉపాధ్యక్షుడు, ఎంపిటీసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ తెలిపారు. గురువారం కొండపాకలోని ఐఒసి కార్యాలయంలో ఎంపిటీసి సభ్యుల ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తయిన సందర్భంగా ఎంపిపి అధ్యక్షురాలు మంచాల అనసూయ కనక రాములు అధ్వర్యంలో అత్మీయ సమ్మేళనం(వీడ్కోలు సమావేశం) ఏర్పాటు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన ఎంపిపి అనసూయతోకలిసి మాట్లా డారు. పదవులు లేకపోయిన ప్రజల్లో ఉండి సేవ చేసిన వారికి ఎప్పుడు గౌరవం ఉంటుందన్నారు. రాబోయే ఎంపిటీసిల కోసమైన ప్రభుత్వం వ్యవస్థ లో మార్పులు తీసుకు రావాల్సిన అవసరం ఉంద న్నారు. ప్రజలకు సేవచేయడంలో ఎప్పుడైన అలస్యం జరిగితే అధికారులను కొంత ఇబ్బంది పెట్టి ఉంటే పెద్ద మనస్సుతో క్షమించాలని కోరారు. అంతకు

మాట్లాడుతున్న ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవి రవీందర్

ముందు ఎంపిటీసిలందరు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులున్న ప్రజలకు అండదండలుగా ఉండి సేవలు అందించమన్నారు.అనంతరం ఎంపిపి, వైస్ ఎంపిపితోపాటు ఎంపిటీసిలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఎంపిడిఓ వెంకటేశ్వర్లను, మండలప్రత్యేకాధికారి నాగేందర్‌ను, పంచాయతీ కార్యదర్శులను శాలువాలతో సన్మా నించారు. కార్యక్రమంలో నాయకులు విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, వాసరి లింగరావు, పిల్లి నాగరాజు, మెర్గు ప్రభాస్, వెంకటేశం గౌడ్, మండల కోఆప్షన్ మెంబర్ అజీమొద్దిన్, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోరు వేసి మోటారు బిగించి ప్రారంభించిన కౌన్సిలర్

సిద్దిపేట అర్బన్, జూలై 4, ప్రభాతవార్త : సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు ఎన్టీఆర్ నగర్‌లో నీటి సమస్యను శాశ్వత పరిష్కారానికి కౌన్సిలర్ ముత్యాల శ్రీదేవిబుచ్చిరెడ్డి బోర్ వేయించి మోటార్ బిగించి గురువారం ప్రారంభించారు. ఎన్టీఆర్ నగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయమని కౌన్సిలర్ ముత్యాల శ్రీదేవిబుచ్చిరెడ్డి తెలిపారు. వార్డులో అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా సహకరించాలన్నారు. కార్యక్రమంలో హరికృష్ణ, భూమేష్, హబీఖాన్, ప్రతాప్,ప్రజలు పాల్గొన్నారు.

కుల మతాలకు అతీతంగా ఖిద్మత్ సొసైటీ సేవలు

సిద్దిపేట అర్బన్, జూలై 4, ప్రభాతవార్త : ఎలాంటి వడ్డీ లేకుండా పేద వారు అటోలు నడుపుకోవడానికి కుల మతాలకు అతీతంగా ఖిద్మత్ సొసైటీ అధ్వర్యంలో రుణాలు అందించడం జరుగుతుందని సొసైటీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో లబ్దిదారుడికి వడ్డీ లేని రుణం ద్వారా అటోను అందజేసి అయన మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా ఖిద్మత్ సొసైటీ సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు జుబేర్, ఖుద్దుస్,అంజద్, సిద్దిపేట తంజీమ్ ఉపాధ్యక్షులు ఉబెద్, న్యాయవాది రఫి తదితరులు పాల్గొన్నారు.

బాసర త్రిబుల్ ఐటికి మోర్గి విద్యార్థులు

నాగల్‌గిద్ద, జులై 4, ప్రభాతవార్త: మండలంలోని మోర్గి గ్రామంలోని మోడల్ స్కూల్‌లో 10వ తరగతి పూర్తి చేసుకున్న 5 మంది విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. త్రిబుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

రాయపోల్ మండల పాలకవర్గానికి వీడ్కోలు

రాయపోల్ మండల పరిషత్ పాలకవర్గానికి సన్మానం చేసిన దృశ్యం

రాయపోల్ జూలై 4 ప్రభాతవార్త : రాయపోల్ మండల పరిషత్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో గురువారం ఘనంగా విడ్కోలు సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ అనితశ్రీనివాస్, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి,వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, ఎంపీటీసీలు వెంకటయ్య, ప్రభాకర్, సాయిళ్ల లక్ష్మీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు బాలయ్య, స్వర్ణకుమారి, మునయ్య, ఎంపీవోలు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు హాజరై పాలకవర్గాన్ని అభినందించి సన్మానించారు

పట్టు పరిశ్రమల ఏర్పాటుకు రైతులు ముందుకు రావాలి

జగదేవ్‌పూర్, జూలై 4 (ప్రభాతవార్త): రైతులు పట్టు పరిశ్రమలను నెలకొల్ప డానికి ముందుకు రావాలని ఉమ్మడి మెదక్ జిల్లా సెరికల్చర్ ఏడి ఇంద్రసేనా రెడ్డి అన్నారు. గురువారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో రైతులకు పట్టు పరిశ్రమల ఏర్పాటు, మల్బరీ తోటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టు పరిశ్రమ ద్వారా రైతులు ఒక ఏడాదికి రెండున్నర లక్షల ఆదాయం పొందవచ్చని, గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పిస్తుందని అన్నారు. పట్టు పరిశ్రమల ఏర్పాటుతో రైతులు అదనపు ఆదాయాన్ని పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, గ్రామ నాయకులు సుధాకర్‌రెడ్డి, మంత్రి జయరాములు, గోదల శ్రీనివాస్‌రెడ్డి, మోతె మహేష్, మల్లారెడ్డి, యాదగిరి, చంద్రయ్య, ఐలయ్య, రైతులు పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడాకారునికి స్పోర్ట్స్ షూస్ అందజేత

గజ్వేల్, జూలై 4 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం ధర్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారుడు చిగుర్ల సృజన్‌కుమార్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పాండిచ్చేరి రాష్ట్రంలోని స్పోర్ట్స్ హాస్టల్‌లో వాలీబాల్ శిక్షణ పొందుటకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చౌదరిపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు శ్రీనివాస్‌గుప్త స్పోర్ట్స్ షూజ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలీబాల్ క్రీడల్లో బాగా రాణించాలని, గజ్వేల్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. వాలీబాల్ క్రీడలో శిక్షణ ఇచ్చిన కానిస్టేబుల్ సంతోష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

దళితులకు శ్మశానవాటికకు హక్కు పత్రం ఇవ్వాలి

నర్సాపూర్, జూలై 4, ప్రభాతవార్త : కాగజ్ మద్దూర్ గ్రామ దళితులకు శ్మశానవాటికకు హక్కు పత్రం ఇవ్వాలని డిమాండ్‌చేస్తు గురువారం నర్సాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం అధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లేశం తహశీల్దార్ కమలాద్రికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాటాడుతూ కాగజ్‌మద్దూర్ గ్రామ దళితులు ముత్తాతల కాలం నుండి ఎవరైన చనిపోతే సర్వేనెంబర్60బైఅ1 లో విస్తీర్ణం 23 గుంటల భూమిలో బొందలు పెట్టే వారని తెలిపారు.అంతేగాక గ్రామ పంచాయతీలో దళితులకే ఈ భూమి చెందినట్లుగా తీర్మానించిన పత్రం ఇచ్చినప్పటికి అధికారికంగా ఎటువంటి సర్టిఫికెట్ లేక పోవడంతో కొంత మంది రియల్టర్‌లు భమిని కబ్జా చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు.ఈ భూమిని కబ్జాచేసుకొని దళితులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆయన మండి పడ్డారు.గత నెలలో కలెక్టర్ గ్రీవెన్స్‌లో మొరపెట్టుకున్నా నేటి వరకు కనీసం పంచనామా చేయలేదన్నారు. ఈ మేరకు అధికారులు వెంటనే స్పందించి పంచనామా నిర్వహించి దళితులకు హక్కు పత్రం ఇవ్వాలని కోరారు. లేని పక్షం లో సిపిఎం అద్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు, గ్రామ దలితులు కుమార్, యాదయ్య, లచ్చయ్య, దేవరాజు, సాలయ్య, పోచయ్య, శోభ, లక్ష్మి, యశోద, సుశీల, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కమలాద్రికి వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నేతలు

విజేత గజ్వేల్ జట్టుకు నగదు బహుమతి, ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

క్రీడలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
-పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి

గజ్వేల్, జూలై 4 (ప్రభాతవార్త): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి పేర్కొన్నారు. గురు వారం గజ్వేల్ పట్టణంలో పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి చాడ రామరాజుపంతులు స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని యాదగిరి మాట్లాడుతూ బండారు శ్రీకాంత్‌రావు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని, రామరాజు పంతులు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే సరికి రామరాజు పంతులు మనతో లేకపోవడం విచారకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గ్రామ గ్రామాన తిరిగి ప్రచారం నిర్వహించారన్నారు. ఆయనను స్మరించుకోవడం కోసమే క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గం నుండి సుమారు 20 జట్లు పాల్గొన్నాయని, గురువారం నిర్వహించిన ఫైనల్ పోటీల్లో గజ్వేల్, కాళ్ళకల్ జట్లు పోటీపడగా గజ్వేల్ జట్టు విజయం సాధించగా రన్నరప్‌గా కాళ్ళకల్ జట్టు నిలిచింది. విజేతగా నిలిచిన గజ్వేల్ జట్టుకు రూ.20వేల నగదుతో పాటు ట్రోఫీ అందజేయగా, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10వేల నగదుతో పాటు ట్రోఫీ అందజేశారు. ఈ టోర్నమెంట్ నిర్వాహకులుగా హరిశ్చంద్రప్రసాద్, ఖాజాలు వ్యవహరించగా ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దూరి మల్లారెడ్డి, న్యాయవాది గోపాల్‌రావు, తీగుల్ మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావు, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్, యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నె కృపానందం, మైనార్టీ నాయకులు క్యాసారం బాబా, బాలయ్య, రాజు, మిందె నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం
-బిఆర్ఎస్వి నాయకుడు నవాజ్

గజ్వేల్, జూలై 4 (ప్రభాతవార్త): కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్‌లో చెప్పిన హామీలు ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు చేయలేదని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు నవాజ్ విమర్శించారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మాట తప్పారని, ఆరు నెలలు గడిచినా డిఎస్సీ పరీక్షలను నిర్వహించలేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ఇప్పుడు మేమిచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క జాబ్ కూడా ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సులతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, సరిపడా బస్సులు లేక విద్యార్థులు సమయానికి కాలేజీలకు వెళ్ళలేకపోతున్నారని అన్నారు. వెంటనే బస్సులు పెంచాలని డిమాండ్ చేశారు.

అల్లాదుర్గం మండల ప్రత్యేక అధికారిగా కరుణ

అల్లాదుర్గం, జూలై 4, ప్రభాతవార్త: మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం గురువారం ప్రత్యేక అధికారులను నియమించింది. మండల ప్రత్యేక అధికారిగా జిల్లా కో-ఆపరేటివ్ అధికారి కే కరుణను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కరుణను ఎంపిడిఓ కే శంకర్ శాలువాతో సత్కరించి ఘనంగా ఆహ్వానం పలికారు.

చెరువులు, కుంటలను సుందరంగా తీర్చిదిద్దుతాం

మర్పల్లి, జులై 4 ప్రభాతవార్త : చెరువులను,కుంటలను పూడీకలు తీసి వాటిని మరమతులు చేపట్టి భూగర్భజలాలను పెంపొందిచే విధంగా చే స్తూ వాటిని సుందరంగా తీర్చిదిద్దుతామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎస్ఈ సుందర్‌నాయక్ తెలిపారు.స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదేశాల మేరకు మర్పల్లి మండలంలోని సిరిపూర్,వీర్లపల్లి,పంచలింగాల్, కోటమ ర్పల్లి, కల్‌ఖోడా,మోమిన్‌పేట్ మండలం,బంటారం మండలంలోని కొలం చెరువులను పరిశీలించారు.ఆయా చెరువులకు సబంధించిన స్థితి గతులను పరిశీలించారు. ఈచెరువుల,కుంటల,మరమత్తుల కోసం ప్ర తిపాదనలు సిద్దంచేస్తామన్నారు. ఈఈ భాస్కర్‌గౌడ్,డిఈ, వరప్రసాద్, రాష్ట్రసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు మాణిక్‌రెడ్డి,గూడెం, రాములుయాదవ్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ సురేష్‌యాదవ్, రాఫియోద్దీన్, సాయి, పాండు, రాచన్న నర్సిహ్మారెడ్డి, అబ్రహం,రమేష్, చంద్రయ్య, బంటారం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మామి న్‌పేట్, నాయకులు చెరువుల పరిశీలన పర్యటనలో పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : సాయి చరణ్

జహీరాబాద్, జూలై 4, ప్రభాతవార్త: రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఆగమ సాయి చరణ్ అన్నారు. గురువారం పట్టణంలోని మార్కెట్ కమిటి కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సాయి చరణ్ మాట్లాడుతూ రైతులకు మార్కెట్ కమిటితో ప్రయోజనాలు అందుకునేలా పనులునిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించి ఆమోదించామన్నారు. గ్రీన్ మార్కెట్ స్థలం సరిపోనందున ప్రభుత్వ స్థలం సేకరించి నూతన మార్కెట్ యార్డు నిర్మాణం చేసేందుకు గ్రీన్ మార్కెట్ యార్డులో పాత గోదాములను తొలగించి పాత స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. క్యాటిల్ మార్కెట్ అభివృద్ధికి సైతం తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు వంశీరాజ్, కండెం సుజాత, జూఫర్, బోయిని శేఖర్, అఖీల్ ఆహ్మద్, శంకర్ పాటిల్, మార్కెట్ కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ కమిటీ చైర్మన్ సాయిచరణ్

రూ.2 లక్షల బీమా చెక్కు అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా
రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మర్కుక్, జూలై 4 (ప్రభాతవార్త): పార్టీ బలోపేతం కోసం క్షేత్ర స్థాయిలో పనిచేసే కార్యకర్తలు అధైర్యపడవద్దని, మీ అందరికీ అండగా ఉంటానని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన దండు బాలమల్లు గత కొన్ని రోజుల క్రితం రోడ్డుప్రమాదంలో మృతిచెందాడు. మృతుడు బిఆర్ఎస్ పార్టీలో క్రీయాశీల కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ సభ్యత్వం పొంది ఉండడం తో అతడి భార్య దండు నర్సమ్మకు గురువారం రూ.2 లక్షల బీమా చెక్కును ప్రతాప్‌రెడ్డి ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్యతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుమ్మరి కరుణాకర్, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఎంపిపి, ఎంపిటిసిలకు సత్కారం



మెమోంటోను అందిస్తున్న దృశ్యం

తొగుట, జూలై 4, ప్రభాతవార్త : మండల పరిధిలో పదవి విరమణ పొందిన ఎంపిపి, ఎంపిటిసిలను దుబ్బాక నియోజకవర

మాట్లాడుతున్న కాశీనాథ్‌జాదవ్

బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కాశీనాథ్‌జాదవ్

నారాయణఖేడ్, జూలై 4 ప్రభాతవార్త: : ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో వెళ్లిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీసభ్యులు కాశీనాథ్‌జాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన నారాయణ ఖేడ్‌లో యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీల్లో సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఎస్‌జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బదిలీ కాబడిన సీనియర్ ఉపాధ్యాయులను రిలీవ్ చేసి జూనియర్ ఉపాధ్యయుల స్థానంలో మరో ఉపాధ్యాయులు వచ్చేవరకు రీలీవ్ చేయకపోవడంవల్ల తదుపరి స్టేషన్(పాఠశాల)లో సర్వీస్ నష్టపోతారని, అందుకు బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్‌చేసి డీఎస్సీ ద్వారా నియామకాలు జరిగేవరకు అవసరమైన స్థానాలలో తాత్కాలికంగా విద్యావలంటీర్లను నియమించాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. అదేవిధంగా ఎస్జీటీ ఉపాధ్యాయులకు వెబ్‌ఆప్షన్ ఇచ్చుకోవడం కోసం సమయం తక్కువ ఇవ్వడంవల్ల పొరపాట్లు జరిగి వారు కోరుకున్న స్థానంలో కాకుండా వేరే స్థానంలో అలాట్ అయినటువంటి ఉపాధ్యాయులను వారు కోరుకున్న స్థానంలో వచ్చే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.ఏశప్ప, నరేష్, అనురాధ, నర్సయ్య, నారాయణఖేడ్ డివిజన్ ప్రాంత నాయకులు హరిసింగ్, రాజు, జ్యోతిలింగం, రాములు, అంజయ్య, శ్రీరామ్‌నాయక్, రాములు, అప్పారావు, సర్వార్, వాసునాయక్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంగ్టి మండల స్పెషల్ ఆఫీసర్‌గా నూతన్‌కుమార్

కంగ్టి, జూలై 4 ప్రభాతవార్త: ఇటీవల ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం ఆయ శాఖల వారికి స్పెషల్ ఆపీసర్లుగా నియమించింది. కంగ్టి మండలానికి మండల స్పెషల్ ఆఫీసర్‌గా కె.నూతన్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. గురువారం కంగ్టిలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన స్పెషల్ ఆఫీసర్ కె.నూతన్‌కుమార్‌కు ఎంపీడిఓ సత్తయ్య, ఎంపీవో వినోద్‌కుమార్, ఏపీఓ నర్సింలు తదితరులు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ంచి స్వాగతం పలికారు.

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

మండల ప్రత్యేకాధికారి గీత

జోగిపేట, జూలై 4,ప్రభాతవార్త: గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా కొనసాగేలా చూస్తానని అందోలు మండల ప్రత్యేకాధికారిగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.గీత అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ఆమె గురువాం అందోలు మండల ప్రత్యేకాధిరిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలలో ప్రభుత్వం ద్వారా జరగాల్సిన పనులన్నీ సక్రమంగా జరిగేలా చూస్తామని, ఉపాధిహామీ పథకం, తాగునీరు, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేకదృష్టి పెడతామన్నారు. ఈ సందర్భంగా ఆమె వెంబడి ఎంపిడివో రాజేశ్, సూపరింటెండెంట్ పట్లోల్ల అశోక్ ఉన్నారు.

అందోలు చెరువులో వ్యర్థాలు తొలగింపు

అందోలు చెరువులో వ్యర్థాలు తొలగిస్తున్న బిజెపి నాయకులు

జోగిపేట, జూలై 4, ప్రభాతవార్త: అందోలు చెరువులో బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్లాస్టిక్, ఇతర వ్యర్థపదార్థాలను తొలగించారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని క్లీన్ ఇండియా, హెల్త్ ఇండియా కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో బిజెపి సీనియర్ నాయకులు ప్రభాత్‌జైస్వాల్, రుద్రారం మాణయ్య, ఎర్రారం సతీష్, మహెందర్, సుమన్, ఆంజనేయులు, హరీష్‌లు పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా రవీంద్రెడ్డి

న్యాల్‌కల్, జూలై 4, ప్రభాతవార్త: మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా రవీందర్‌రెడ్డి(సంగారెడ్డి కార్మిక విభాగం డిప్యూటీ కమీషనర్)ని నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జడ్పీటిసి, ఎంపిపి అధ్యక్షుల పదవులు జులై 3తో ముగియడంతో మండలానికి ప్రత్యేక అధికారులను నియమించారు.

రోడ్డు పక్కన సేఫ్టీస్ ఏర్పాటు చేయాలి

సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్ చిరంజీవి

నారాయణఖేడ్ టౌన్/సిర్గాపూర్, జూలై 4, ప్రభాతవార్త: నారాయణఖేడ్ పట్టణం నుంచి సిర్గాపూర్‌కు నిర్మస్తున్న రోడ్డు పక్కల సేఫ్టీస్ ఏర్పాటు చేయాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్ చిరంజీవి డిమాండ్ చేశారు. బుధవారం ఆనంద్ చిరంజీవి మాట్లాడుతూ నారాయణఖేడ్ నుంచి సిర్గాపూర్ వరకు డబుల్‌రోడ్డు నిర్మిస్తున్నా రోడ్డుపై గుంతలు పడటంతో రాత్రిళ్లు ప్రయాణం సంకటంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు చేపడుతున్నారని, ఉన్నతాధికారులు స్పందించి సేఫ్టీని ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, సంజు తదితరులు పాల్గొన్నారు.

హద్నూర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన

న్యాల్‌కల్, జూలై 4, ప్రభాతవార్త: మండలపరిధిలోని హద్నూర్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు గురువారం హద్నూర్ పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులతో అనవసరంగా ఫోన్‌లో మట్లాడటం చేయకూడదని, అవసరం లేని లింక్‌లను ఓపెన్ చేయరాదని సూచించారు.

మండలంలో విద్యా సంస్థల బంద్ సక్సెస్

పాపన్నపేట, జూలై 4, ప్రభాతవార్త: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం పాపన్నపేటలో విద్యాసంస్థల బంద్ సక్సెస్ అయిందని ఎస్ఎఫ్ఐ నాయకులు నేరేందర్, కృష్ణలు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎన్టీయే విద్యా శాఖ మంత్రి పూర్తిగా విఫలం చెందారని నెట్ నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు పేపర్ లీకేజీకు కేంద్ర బిందువైన నేషనల్ టెస్టింగ్ ఏజన్సీని రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీకి బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

మా భూములు మాకు వదిలిపెట్టండి

ఝరాసంగం, జూలై 4, ప్రభాతవార్త: జీవనాధారమైన భూములను నీమ్జ్‌కు తీసుకుని తమను రోడ్డు పాలు చేయవద్దని మండలంలోని ఎల్గోయి గ్రామ రైతులు తహసీల్దార్ సంజీవరావుకు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామ శివారులో 3200 ఎకరాల సాగుభూమి ఉందని, పంటలను సాగుచేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. ప్రభుత్వం నీమ్జ్ ఏర్పాటుకు తొలి విడతలో 1910 ఎకరాలను సేకరించారని, రెండవ విడుతలో మరో 472 ఎకరా లను సేకరించేందుకు నోటీసులు జారీ చేసే యోచనలో ప్రభుత్వం ఉందని వారు అన్నారు. రెండవ విడతలో తాము నీమ్జ్‌కు భూమిని అప్పగించమన్నారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న ఎల్గోయి రైతులు

మల్గిలో దొడ్డికొమురయ్యకు నివాళులర్పిస్తున్న నాయకులు

సిద్దిపేటలో సిపిఐ నాయకులు...

దొడ్డి కొమురయ్య అడుగు జాడల్లో నడవాలి

నారాయణఖేడ్, జూలై 4 ప్రభాతవార్త:

దొడ్డి కొమురయ్య అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్ర శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులో గల దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్ని కురుమ సంఘం ఆధ్వర్యం లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి హాజరై కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులరిపించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, అంజన్న, దత్తు, కృష్ణ, బీరప్ప, నగేష్, మల్‌గోండ, నర్సింలు తదితరులు ఉన్నారు.

మల్గి గ్రామంలో...

న్యాల్‌కల్, జూలై 4, ప్రభాతవార్త:

మండలంలోని మల్గి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. కొమురయ్య చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారుతి, మాజీ ఎంపిటిసి శివానంద్ శ్రీపతి, కురుమ సంఘం యువ నాయకులు మాణిక్, వెంకట్, సాయినాథ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో...

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

కొమురవెల్లిలో...

రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ఉద్యమాలునిర్మిస్తామని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో గురువారం దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమరయ్యను స్ఫూర్తి గా తీసుకొని ప్రజాసమస్యలపై పోరాటం చేస్తామ న్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చొప్పరి రవికుమార్. బండకింది అరుణ్‌కుమార్, జాలిగపు శిరీష, దాసరి ప్రశాంత్, కొండ సంజీవ్‌కుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో...

కొమురవెల్లి, జూలై 4, ప్రభాతవార్త :

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని సిపిఎం పార్టీ కొమురవెల్లి కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బద్దిపడగ కృష్ణారెడ్డి, తాడూరు రవీందర్, అత్తిని శారద, పుల్లంపల్లి సాయిలు,

మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా బిక్షపతి

జహీరాబాద్, జూలై 4, ప్రభాతవార్త: మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా వ్యవసాయ సహాయ సంచాలకులు భిక్షపతి గురువరం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ పాలక వర్గం పదవి కాలం గురువారంతో ముగిసిపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన భిక్షపతికి ఎంపిఓ మహేశ్వర్‌రావు తన సిబ్బందితో కలిసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏఓ ప్రవీణ్, ఏఈఓ ప్రదీప్‌కుమార్ తదితరులు ఉన్నారు.

అవకాశం ఇచ్చిన మండల ప్రజలకు కృతజ్ఞతలు : జడ్‌పిటిసి

న్యాల్‌కల్, జూలై 4, ప్రభాతవార్త: జడ్పీటిసిగా అవకాశం కల్పించిన మండల ప్రజలకు, గ్రామాల అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేకు జడ్పీటిసి బోడ స్వప్న భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్ల పదవీ కాలాన్ని అభివృద్ధి పనుల నిర్వహణలో పూర్తిస్థాయిలో సఫలీకృతులయ్యానని, అందుకు సహకరించిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు స్వప్న భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రశేఖర్‌కు నివాళులర్పించిన మంత్రి

పుల్కల్, జూలై 4, ప్రభాతవార్త: మండలంలోని పెద్దారెడ్డి పేట గ్రామానికి చెందిన ఎర్ర చంద్రశేఖర్‌కు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా గురువారం నివాళులర్పించారు. ఎర్ర చంద్రశేఖర్ విద్యుత్‌షాక్‌తో తిరిగి రాని లోకాలకు చేరిపోయినట్లు తెలుసుకున్న మంత్రి దామోదర్ రాజ నర్సింహా గ్రామానికిచేరుకుని మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. చంద్రశేఖర్ కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి హామీ చేశారు.

జడ్‌పిటిసిని సన్మానించిన మంత్రి

సిర్గాపూర్, జూలై 4, ప్రభాతవార్త: జడ్పీటిసి సభ్యులు రాఘవరెడ్డిని గురువారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంత్రి సి దామోదర్ రాజనర్సింహ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మంజులారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, పార్లమెంట్ సభ్యులు సురేశ్‌కుమార్ శెట్కార్, రాఘునందన్‌రావులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు రాగి జావ పంపిణి

సిర్గాపూర్, జులై 4, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు రాగి జావ పాకెట్లు పంపిణి చేసినట్లు మండల వనరుల కేంద్రం సిఆర్‌పిలు శివకుమార్ స్వామి,శోభలు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని ఎమ్మార్సికార్యాలయ వద్ద ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రాగిజావ పాకెట్లు పంపిణి చేశామన్నారు. సత్య సాయి, అన్నపూర్ణ చైల్డ్ గో టూ స్కూల్ హంగ్రీ ఎవర్ సంస్థ ద్వార విద్యార్థులకు అందించేందుకు అందిస్తున్న సిఆర్‌పిలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

జడ్‌పిటిసిని సన్మానించిన ఎంపి శెట్కార్



జడ్పీటిసి, ఎంపిపిని సన్మానిస్తున్న ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

ఝరాసంగం, జూలై 4, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ ముఖ్య అతిథిగా హాజరై జడ్పీటిసి సభ్యులు వెన్నల నరేష్, ఎంపిపి అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, తహసీల్దార్ సంజీవరావు, ఎంపిడిఓ సుధాకవర్, ఏపిఓ రాజ్ కుమార్, ఆయా పంచాయితీల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎంపిపి, ఎంపిటిసిలను సన్మానించిన సిడిసి మాజీ చైర్మన్

ఎంపిపి అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులను మాజీ సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ గురువారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

హన్మంతాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

నర్సాపూర్ జూలై 4. ప్రభాతవార్త : నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డు హన్మంతాపూర్‌లో గురువారం ప్రభుత్వ ఆసుపత్రి అధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈఉచిత వైదశిభిరానికి నర్సాపూర్‌మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యి ఈ వైద్యశిభిరాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు ఈ వైద్య శిభిరంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి అవసరమయ్యే మందులను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వం అధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటుచేయడం అబినందనీయమని అన్నారు. ఈమేరకు గ్రామంలోని ప్రజలందరు ఈ వైద్యశిభిరానికి వచ్చి తమ ఆరోగ్య పరిస్థితులను బట్టి పరీక్షలు చేయించకొని ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తో పాటు డాక్టర్ స్వప్న, ఏఎన్ఎం నిర్మల, లక్ష్మి, ఆశ కార్యకర్త మాధవి, వార్డు అధికారులు రాజు, రాములు, సురేశ్, వార్డు ప్రజలు, గ్రామస్తులు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాసర త్రిబుల్ ఐటికి ఎంపికైన విద్యార్థినులు

రామచంద్రాపురం, జూలై 4, ప్రభాతవార్త: వెలిమల తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థినులు ఏ మానస, ఎం తేజస్వినిలు ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బిటెక్‌లో ప్రవేశానికి ఎంపికయ్యారు. ఇరువురు విద్యార్థినలు రామచంద్రాపురం మండలంలో టాపర్లుగా నిలిచినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. త్రిబుల్ ఐటికి ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, కుటుంబాల సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

న్యాల్‌కల్ మండలం నుంచి...

న్యాల్‌కల్, జూలై 4, ప్రభాతవార్త: బాసర త్రిబుల్ ఐటికి న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని మెటల్‌కుంట గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఎంపిక అయ్యారని మండల విద్యాశాఖ అధికారి మారుతి రాథోడ్ తెలిపారు. న్యాల్‌కల్ పాఠశాలకు చెందిన సద్దాం, మెటల్‌కుంట పాఠశాలకు చెందిన కె సశ్మితలు 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి త్రిబుల్ ఐటికి ఎంపికయ్యారన్నారు. త్రిబుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

వివేకానంద విద్యాలయం విద్యార్థిని...

రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 4, ప్రభాతవార్త : రామాయంపేట మున్సిపాలిటీలోని వివేకానంద విద్యాలయంలో పదవ తరగతి చదివిన దీక్ష సంస్కార్ అనే విద్యార్థిని బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైంది. ఈ సందర్భంగా వివేకానంద విద్యాలయం ప్రిన్సిపాల్ ఏ.రామ్‌కుమార్ విద్యార్థిని అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని, త్రిబుల్ ఐటీకి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంప్రసాద్, రవికాంత్, శేఖర్, భరత్ పాల్గొన్నారు.

సిర్గాపూర్ విద్యార్థులు

సిర్గాపూర్, జూలై 4, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన ఇరువురు విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని గౌడగామ గ్రామానికి చెందిన మడ్పతి అశ్విని, సిర్గాపూర్‌కు చెందిన సాయిరాంలు ఎంపికయ్యారన్నారు. త్రిబుల్ ఐటికి ఎంపికైన ఇరువురు విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కుటుంబాల సభ్యులు, ఆయా గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

కళాశాలను తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ విద్యాధికారి

జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ

రామాయంపేట, జూలై 4, ప్రభాతవార్త : పట్టణంలోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కళాశాలలో విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మొదటి సంవత్సరంలో విద్యార్థుల చేరిన వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి ఆయనకు వివరించారు. కళాశాలలో మెరుగైన ఫలితాలు రావడం పట్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలో చేరిన విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలని ఆయన సూచించారు. కళాశాలలో ఆశించిన స్థాయిలో అడ్మిషన్లు రావడం పట్ల ఆయన ప్రిన్సిపాల్‌ను అభినందించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠ్యపుస్తకాలు అందజేయాలని సూచించారు. అనంతరం కళాశాలలో ఉన్న వాళ్ల సమస్యలను ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

హిందువులపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అభ్యంతరకరం

-బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్

పెద్దశంకరంపేట, జూలై 4 ప్రభాతవార్త: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ హిందువులపై చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని, తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు. గురువారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న రాహుల్ గాంధీ హిందూగా ప్రవర్తించాలని, కానీ హిందువులపై ఇష్టారీతిలో ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ఇలాంటి ప్రకటనలు మానుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు సూర్యప్రకాష్, శ్రావణ్‌కుమార్, అశోక్, మంగలి కృష్ణ, శ్రీహరి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : అశోక్‌గౌడ్

నర్సాపూర్ జూలై 4. ప్రభాతవార్త : ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అన్నారు. గురువారం 1 వ వార్డు జగన్నాథరావుకాలనీని ఆయన సందర్శించారు. ఈకాలనీలో నిర్మించిన సిసి రోడ్లను, పరిశుభ్రతను పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీలో పర్యటించిన ఆయన కాలనీ ప్రజలకు ఏయె సమస్యలున్నాయో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కాలనీలో నెలకొన్న సమస్యలను అన్ని పూర్తి చేస్తానని మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం అయినందున ఆ యా వార్డులోని, కాలనీలోని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎప్పడికప్పుడు చెత్తా చెదారాలు లేకుండా పరిశుభ్రం చేసుకోవాలని అన్నారు.ఈ కాలనీలో ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేవిదంగా చూడాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తో పాటు వార్డు కార్యకర్తలు అహ్మద్‌బాయ్, షాహిద్, పాషా, కృష్ణ, అంజద్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటిసి పుష్పబాయిమోహన్‌రావును సన్మానిస్తున్న దామోదర్‌నర్సింహా

జడ్‌పిటిసిని సన్మానించిన మంత్రి

మనూర్, జూలై 4, ప్రభాతవార్త: జడ్పీటిసి సభ్యురాలు పుష్పబాయి మోహన్‌రావును గురువారం జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా, జహీరాబాద్, మెదక్ ఎంఎలి సురేశ్‌కుమార్ శెట్కార్, రఘునందన్‌రావు, నారాయణఖేడ్, జహీరాబాద్ ఎమ్మెల్యేలు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, కొనింటి మాణిక్‌రావు, జడ్పీ చైర్మన్, కలెక్టర్ క్రాంతి వల్లూరు తదితరులు ఘనంగా సన్మానించారు.

హత్నూర జడ్పీటిసి అంజనేయులును...

జడ్పీటిసి అంజనేయులును సన్మానిస్తున్న మంత్రి

హత్నూర, జూలై 4, ప్రభాతవార్త: హత్నూర మండలంలో వ్యవసాయ విస్తరణ అధికారుల(ఏఇఓ) కొరతను తీర్చాలని జడ్పీటిసి పి.అంజనేయులు రాష్ట్రమంత్రి దామోదర్ రాజనర్సింహను కోరారు.గురువారం జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో పాల్గొన్న జడ్పీటిసి వ్యవసాయశాఖ సమీక్షపై జరిగిన చర్చలో పాల్గోంటూ మాట్లాడుతూ వ్యవసాయం 34వేల ఎకరాల విస్తీర్ణం ఉన్న హత్నూర మండలంలో ముగ్గురు ఎఇఓలు మాత్రమే ఉన్నారని, గతంలో కావలసిన ప్రతిపాదనలు పంపించామని వాటిని పరిశీలించి సమస్యను పరిష్కరంచాలని కోరారు. సభముగిసన అనంతరం జరిగిన జడ్పీటిసిల సన్మాన కార్యక్రమంలో జడ్పీటిసి అంజనేయులుకు రాష్ట్రమంత్రి దామోదర్ రాజనరసింహా, ఎంపిలు రఘునందర్‌రావు, సురేష్ షేట్కార్‌లు శాలువాలు కప్పి,మెమొంటోలు అందజేసి సన్మానించారు.

కోహీర్ జడ్పీటిసిని...

కోహీర్ జడ్పీటిసిన సన్మానిస్తున్న మంత్రి, ఎంపిలు

జహీరాబాద్, జూలై 4, ప్రభాతవార్త: కోహీర్ మండల జడ్పీటిసి సభ్యులు జి రాందాస్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా,